వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 05 | సంచిక : 016
పేజీలు : 08 | వెల: రూ.5/-

శుక్రవారం
డిసెంబర్ 19, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net

ఆవిష్కరణల హబ్‌గా ఓరుగల్లు

- కేయూలో 'రూసా' ప్రాజెక్ట్ గడువు పెంచాలి
- కేంద్ర విద్యాశాఖ మంత్రిని కోరిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

2లో..

ఉచితంగా ఆర్టిఫిషియల్ కాళ్లు

నిరుపేదలకు వికలాంగులకు జైపూర్ నుంచి కృత్రిమ (ఆర్టిఫిషియల్) కాళ్ళను ఉచితంగా అమర్చే కార్యక్రమాన్ని ఈ నెల 27, 28 తేదీల్లో వరంగల్ తో నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర నాయకుడు కుసుమ సతీష్ బాబు తెలిపారు. భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి హైదరాబాద్ వారి సహకారంతో కాళ్లు లేని దివ్యాంగులకు ఉచితంగా జైపూర్ టెక్నాలజీతో తయారు చేసిన కృత్రిక కాళ్లు అమర్చనున్నట్లు ప్రకటించారు. వరంగల్ మర్రి వెంకటయ్య కాలనీ, కొత్తవాడలోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ భవన్ లో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కుసుమ సతీష్ బాబు కోరారు.

– వరంగల్ వాయిస్, కరీమాబాద్

వివరాలు 2లో..

రాష్ట్రపతి కాళ్ళ దగ్గర

- కాలుష్య కోరల్లో నగరం
- బహిరంగంగా చెత్త దహనం
- నేరమైనప్పటికీ పట్టించుకోని బల్దియా
- రోజుల తరబడి పాగతో సతమతం
- డంపింగ్ యార్డుగా కాకతీయ కాలువ పరిసరాలు

వరంగల్ మహా నగరం వేగంగా విస్తరిస్తోంది. జనాభా పెరుగుదలతో పాటు.. నగరంలో రోజు రోజుకూ పెరుగుతున్న చెత్త సమస్య కలవర పెడుతోంది. ఎక్కడ పడితే అక్కడ చెత్త పేరుకుపోవడం, చెత్తకుప్పలు నిండిపోవడం సమస్యగా మారుతోంది. నగరంలోని జిల్లా వైద్యాధికారి కార్యాలయం (డీఎంహెచ్ఓ) నుంచి ములుగురోడ్డు వరకు విస్తరించిన కాకతీయ కాలువ పరిసరాలు డంపింగ్ యార్డును తలపిస్తున్నాయి. ఎక్కడపడితే అక్కడ ఖాళీ కొబ్బరి బొండాలు గుట్టలుగా పేరుకుపోయాయి. అయితే ఇక్కడే అసలు సమస్య మొదలవుతోంది. పట్టణ ప్రాంతాల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ వంటి కార్యక్రమాల నేపథ్యంలో బహిరంగంగా చెత్తను కాల్చడం నేరమైనప్పటికీ అవేమీ పట్టించుకోకుండా కాలువ కట్టపైనే ఇష్టానుసారంగా చెత్త కుప్పలను తగులబెట్టడం ప్రమాదకరంగా మారుతోంది. ఇది రావణకాష్ఠంలా రోజుల తరబడి మండుతూనే ఉంది. దీనినుంచి వచ్చే పొగ చుట్టు పక్కల ప్రాంతాల వారిని ఊపిరి తీసుకోకుండా చేస్తోంది. దీంతో పలువురు శ్వాసకోశ సమస్యలతో సతమతమవుతున్నారు. చెత్తను తగులబెట్టడంతో పర్యావరణం కలుషితం కావడంతోపాటు ప్రజారోగ్యానికి హాని కలిగుతోంది. గాలి నాణ్యత తగ్గుతోంది. అయినప్పటికీ గ్రేటర్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం విమర్శలకు దారితీస్తోంది. ఢిల్లీ తరహా పరిస్థితులు ఇక్కడ తలెత్తకుండా ఉండాలంటే ముందస్తు చర్యలపై బల్దియా ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పర్యావరణ ప్రేమికులు సూచిస్తున్నారు. – వరంగల్ వాయిస్ ప్రతినిధి

27, 28 తేదీల్లో వరల్డ్ మెగా కన్వెన్షన్ సమావేశాలు

పోస్టర్ ఆవిష్కరించిన జీటీఏ బాధ్యులు

మంత్రి సుడిగాలి పర్యటన

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- అంగన్వాడీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ
- చిన్న వడ్డేపల్లి చెరువులో చేప పిల్లలను వదిలిన కొండా సురేఖ

8లో..